HICON SERIES

CLASS 4 TERM-1

# తెలుగు భారతి

## LESSON 4






*CLICK HERE TO ACTIVATE*

**LESSON**

# 4. లేఖ



రామన్నపేట,
తేది : 12-04-2014.

శ్రీయుత
ప్రధానోపాధ్యాయులు,
మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల,
రామన్నపేట.

ఆర్యా !

నేను మా అమ్మానాన్నలతోపాటు శ్రీరాంపురం వెళ్తున్నాను. అక్కడ మా మామయ్య పెళ్లి ఈ నెల 14వ తేదీన జరుగుతుంది. పెళ్లికూతురువాళ్లఇంటిలో పెండ్లి జరుగుతుంది. నేను ఐదు రోజులు బడికి రాలేను. కావున నాయందు దయవుంచి నాకు ఐదు రోజులు సెలవు ఇవ్వవలసినదిగా కోరుచున్నాను.

కృతజ్ఞతలతో.........

ఇట్లు,
తమవిధేయుడు,
కె. అంకారావు,
4వ తరగతి,
క్ర.సంఖ్య : 9.

## అభ్యాసము

I. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్క వాక్యంలో జవాబులు వ్రాయండి.

1. లేఖ ఎవరికి వ్రాశాడు ?
2. పెళ్ళి ఎవరిది ?
3. సెలవు ఎన్ని రోజులు ?
4. లేఖ ఏ ఊరి నుండి వ్రాశాడు ?
5. పెళ్లి ఏ రోజున జరుగుతుంది ?

II. తాతయ్యతో కలిసి హైద్రాబాద్ వెళ్ళుటకు సెలవు కోరుతూ తరగతి ఉపాధ్యాయునికి లేఖ వ్రాయండి.

III. జ్వరం, తలనొప్పి వచ్చినట్లు సెలవు కోరుతూ ప్రధానోపాధ్యాయునికి లేఖ వ్రాయండి.